ప్రజల పక్షపాతి సీఎం కేసీఆర్

- నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలి
- రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

ములుగు రూరల్ : పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న సతీశ్‌రెడ్డి

కొత్తగూడ, నవంబర్ 3 : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల పక్షపాతి అని రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని వేలుబెల్లి పరిధిలోని కాంగ్రెస్ వార్డు సభ్యుడు మోకాళ్ల శ్రీనివాస్‌తోపాటు 250 మందికి పైగా కార్యకర్తలు శుక్రవారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా, పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అమలుచేస్తూ ప్రజల గుండెల్లో కేసీఆర్ నిలిచారనారు. ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎంకు కానుకగా ఇచ్చే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కేసీఆర్ అన్న మాట నిలబెట్టుకుంటారని, ఏజెన్సీలో ఎన్నో ఏళ్లుగా పోడు వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న గిరిజనేతరులకు సైతం హక్కులు కల్పిస్తామని మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని సతీశ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, ఎంపీటీసీ సంతోష రాణి, కంది అనిల్ రెడ్డి, బానోత్ నెహ్రూ పాల్గొన్నారు.

ములుగులో..

ములుగు రూరల్ : మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు రాష్ట్ర రెడ్కో చైర్మన్, మండల ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీశ్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాదం రవి, యూత్ ఉపాధ్యక్షుడు సాదం అశోక్, మాజీ వార్డు సభ్యుడు కట్రోజు రమేశ్, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు కోమల్ల వీరారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోతు కరణ్ సింగ్, భూక్యా బద్య తదితరులున్నారు. కార్యక్రమంలో మప్రగాని వినయ్‌కుమార్, రఘుపతి, మోహన్, భాస్కర్, లియాఖత్ అలీ, గజ్జి నగేశ్, కాకి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వాగీష్ కుమార్‌సింగ్‌కు వివరాలు తెలుపుతున్న ఎస్పీ గౌష్‌ఆలం

చెక్ పోస్టులను సందర్శించిన

వ్యయ పరిశీలకుడు

ములుగు రూరల్, నవంబర్ 3 : అంతర్ జిల్లా చెక్‌పోస్టులను శుక్రవారం సాయంత్రం ఎన్నికల వ్యయ పరిశీలకుడు వాగీష్ కుమార్‌సింగ్ సందర్శించారు. జిల్లాలోని పలు చెక్‌పోస్టులను ఆయన ఎస్పీ గౌష్ ఆలంతో కలిసి పరిశీలించి అక్కడ తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీఎస్పీ రవీందర్, స్పెషల్ బ్రాంచ్ సీఐ కిరణ్, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

తహసీల్‌లో ఎన్నికల నోటిఫికేషన్

ఏటూరునాగారం, నవంబర్ 3 : రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో ములుగు నియోజకవర్గ ప్రతులను శుక్రవారం తహసీల్ కార్యాలయం గోడలపై అతికించారు. రిటర్నింగ్ అధికారుల ఆదేశం మేరకు అతికించినట్లు ఎంఆర్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఇందులో నామినేషన్ల ప్రక్రియ వివరాలు, ఎన్నిక నిర్వహించే తేదీ తదితర అంశాలను పొందుపర్చారు.

పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సాంబారి సమ్మారావు

ములుగు రూరల్ : ప్రచారం చేస్తున్న నాయకులు

గోవిందరావుపేట : పస్రాలో ప్రచారం

కన్నాయిగూడెంలో ఇంటింటా ప్రచారం

నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మండల ఎన్నికల ఇన్‌చార్జి సమ్మారావు

బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం ప్రారంభం

వెంకటాపూర్, నవంబర్ 3 : ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయాన్ని ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమదేవీ అశోక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడప గడపకూ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్నీ ప్రజలకు వివరించి మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. రానున్న 27 రోజులు ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేయాలని కోరారు. నియోజకవర్గ ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే ఉందని సమ్మారావు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, గ్రామ కమిటీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మండలంలోని రామంజాపూర్ గ్రామానికి చెందిన జిల్లా ఎరుకల సంఘం ఉపాధ్యక్షుడు పల్లకొండ భాస్కర్ సాంబారి సమ్మారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడే నాగజ్యోతికి భారీ మెజార్టీ తీసుకురావాలని కోరారు.

ప్రచారాన్ని విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న స్వామిరావు, అమర్‌సింగ్

ములుగు రూరల్, నవంబర్ 3 : మండలంలోని కాసిందేవిపేటలో ఈ నెల 5న చేపట్టే బీఆర్ఎస్ ప్రచారాన్ని విజయవంతం చేయాలని ఎంపీటీసీ దేవరనేని స్వామిరావు, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు భూక్యా అమర్ సింగ్ పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, రాష్ట్ర రెడ్కో చైర్మన్, మండల ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీశ్‌రెడ్డి ప్రచారానికి రానున్నారని, కార్యకర్తలు విధిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అంకూస్, గుండాల భాస్కర్, అసీమ్ అక్తర్, పురుషోత్తం, హరిసింగ్, రాములు, రంజిత్, సలేందర్, రాంనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

- నాగజ్యోతిని గెలిపించాలని అభ్యర్థన

ములుగు రూరల్, నవంబర్ 3 : బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం నాయకులు ములుగు జిల్లా కేంద్రంలో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం హనుమాన్ బస్తీలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. భవన నిర్మాణ పనులకు వచ్చిన కూలీలను సైతం కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రజలను కలుస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించడంతో పాటు పేదింటి ఆడబిడ్డ నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, నాయకులు వేల్పూరి సత్యనారాయణరావు, మేర్గు సంతోష్, గజ్జి నగేశ్, ఎండీ ఖాసీం తదితరులున్నారు.

గోవిందరావుపేటలో..

గోవిందరావుపేట : బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని పస్రాలోని రాజీవ్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నూతనంగా ప్రకటించిన మ్యానిఫెస్టోను వివరిస్తూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్ఎస్‌కు అనూహ్య స్పందన వస్తున్నదని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు స్వరూప, రాంచందర్, పీఏసీఎస్ డైరెక్టర్లు జ్యోతి, సమ్మిరెడ్డి, శ్రీనివాస్, చందర్‌రాజు, ఉప్పుతల కోటి, సమ్మిరెడ్డి, సతీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం : గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా గుర్రేవులలో శుక్రవారం రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటును వేసి ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మచ్చాపురంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సీఐ, ఎస్సై

గోవిందరావుపేట, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పస్రా సీఐ శంకర్, ఎస్సై మస్తాన్ శుక్రవారం సందర్శించారు. మండలంలోని మచ్చాపూర్, సోమ్లాగడ్డ, చల్వాయి, గోవిందరావుపేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు.

మహిళపై కేసు నమోదు

మండలంలోని రాంనగర్‌లో గుడుంబా విక్రయిస్తున్న పోరిక బంగారమ్మపై కేసు నమోదు చేసినట్లు పస్రా ఎస్సై షేక్ మస్తాన్ తెలిపారు. శుక్రవారం ఆమె ఇంట్లో తనిఖీ చేసి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

నగదు అందజేస్తున్న సహాయ నిధి సభ్యులు

ఏటూరునాగారం, నవంబర్ 3 : మండలంలోని చెల్పాకకు చెందిన పడిదల చంద్రక్క అనారోగ్యంతో బాధపడుతున్నది. కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి సహాయనిధి ద్వారా శుక్రవారం రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సహాయనిధి అధ్యక్షుడు అబ్బు సతీశ్, సభ్యులు విజయ్, కిరణ్,రాజు, రమేశ్, ప్రవీణ్, లక్ష్మయ్య, నవీన్, ప్రశాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

ఏటూరునాగారం, నవంబర్ 3 : మండలంలోని శంకరాజుపల్లికి చెందిన కుమ్మరి భిక్షపతి(55) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. భిక్షపతి కుమారుడు నవీన్ భార్యతో కలిసి దసరా పండుగకు అత్తగారింటికి వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మద్యం మత్తులో గురువారం రాత్రి పురుగుల మందు తాగి మృతి చెందాడు. మృతుడి కుమారుడు నవీన్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.